Andhra Jyothi
Friday 2/1/15

ఆంధ్రజ్యోతి శుక్రవారం, 2 జనవరి 2015 5

# సాయిరాంలో జాతీయ స్థాయి 'ఎఫ్‌డీపీ'

కోడంబాక్కం: చెన్నైలోని శ్రీసాయిరాం మేనేజ్‌మెంట్ స్టడీస్ ఇనిస్టిట్యూట్ (సిమ్స్) ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ బోధనా విధానాలపై జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డీపీ) నిర్వహించారు. సాయిరాం క్యాంపస్‌లో రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఐఐటీ-మద్రాస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెడ్ డా. కమలాబన్, ఎస్‌ఆర్‌ఎం-శివన్న మేనేజ్‌మెంట్ విభాగం మాజీ హెడ్ ప్రొఫెసర్ కన్నబిరాన్, కేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. పన్నీర్ సెల్వం, అన్నా యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ హెడ్ డా. రాజేంద్రన్, సిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ మారన్ తదితరులు పాల్గొని ఉపన్యసించారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ బోధనా విధానాల్లోని వివిధ అంశాలపై ఈ సదస్సులో చర్చించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన 45 మందికిపైగా ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. సిమ్స్ డైరెక్టర్ మారన్, ఫ్యాకల్టీ సమన్వయకర్తలు డా. వి.హేమంత్ కుమార్, డా. కె.సౌందరపాండ్యన్‌లు సదస్సు ఏర్పాట్లు చేపట్టారు.



సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు, వక్తలు

National level FDP on Engg & Mgt - Teaching strategies for excellence
(29th & 30 Dec 2014)